పోలవరాన్ని పూర్తి చేస్తారా...
తండ్రి ఆశయాలకు పంగనామాలు పెడతారా...

దీక్షలో ప్రసంగిస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

- జగన్ తేల్చుకోవాలి
- పోలవరం ఎత్తు తగ్గిస్తే ప్రాజెక్ట్ కాస్తా బ్యారేజ్ అవుతుంది
- ఒత్తిడి చేయమంటే కాళ్లు మొక్కి వస్తున్నారు
- ద్రోహం చేస్తే మట్టిలో కలిసిపోతారు
- పోలవరం పూర్తికి చిత్తశుద్ధితో పనిచేయాలి
- సామూహిక దీక్షలో నారాయణ

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకుని పోలవరాన్ని పూర్తి చేస్తారా లేక తన తండ్రికే పంగనామాలు పెడతారా తేల్చుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలంటూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద రెండవ రోజు మంగళవారం తలపెట్టిన సామూహిక నిరాహార దీక్షలను నారాయణ ప్రారంభించారు. ఈ దీక్షలకు కాంగ్రెస్, జనసేన పార్టీలు తమ సంఘీభావం తెలియజేశాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అనేక ఆటంకాలు ఎదురైనప్పటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారన్నారు. కానీ జగన్‌మోహన్ రెడ్డి మాత్రం కేంద్రానికి ఊడిగం చేస్తూ ప్రజలను మోసం చేస్తూ తండ్రి ఆశయాలకు పంగనామాలు పెడుతున్నారని ఎద్దేవాచేశారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే ప్రాజెక్టు కాస్తా... బ్యారేజ్ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును బ్యారేజ్ చేయాలని చూస్తే మాత్రం ఈ ప్రభుత్వాలకు ప్రజలే పంగనామాలు పెడతారని హెచ్చరించారు. రాష్ట్రంలో ఒకే తరహా రాజకీయం చేస్తున్న బీజేపీ, వైసీపీలు పోలవరం ప్రాజెక్టు విషయంలో ఎందుకు కలిసి పనిచేయడం లేదని ప్రశ్నించారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే దిగువ ప్రాంతాలకు, పవర్ ప్రాజెక్టులకు, ఉత్తరాంధ్ర, కృష్ణా జిల్లాలకు నీరు అందదన్నారు. దీనిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రంపై ఒత్తిడి చేయమంటే... ఒక్కడే మోదీ వద్దకు వెళ్లి కాళ్ళు మొక్కి రావడం జగన్ పనిగా మారిందని విమర్శించారు. పోలవరం విషయంలో ద్రోహం చేసే పార్టీలు మట్టిలో కలిసిపోతాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పోలవరం ఎత్తు తగ్గించకుండా నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

అపరసంజీవని పోలవరం..

షేక్ మస్తాన్‌వలి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

సుమారు మూడు కోట్ల మందికి ఉపయోగపడే బహుళార్థక ప్రాజెక్టు పోలవరం రాష్ట్రానికి అపరసంజీవనిగా నిలుస్తుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. ఇటువంటి ప్రాజెక్టు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యధోరణితో వ్యవహరించడం శోచనీయమన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రాన్ని బీడుగా చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పోలవరం పూర్తి అయితే విజయవాడ నుంచి శ్రీకాకుళం వరకు తాగు, సాగు నీరు అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోని నాయకులకు రాజకీయాలు చేయడం తప్పా... పోలవరాన్ని పూర్తి చేయాలన్న ఆలోచనే లేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని అమరావతితో పాటు పోలవరం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

స్వార్థం కోసమే ప్రాజెక్టుకు ఆటంకాలు

గాదె వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు

రాజకీయ నాయకులు కేవలం తమ స్వార్థం కోసమే దశాబ్దాల కల అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆటంకాలు కల్పిస్తున్నారని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి ఎంతో అవసరమైన పోలవరం ప్రాజెక్టును తమ రాజకీయాలకు వాడుకుంటూ ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన చేయక పోవడం దురదృష్టకరమన్నారు. అక్రమ సంపాదన దోచిపెట్టే ఒక ప్రాజెక్టులాగా మాత్రమే పోలవరం ప్రాజెక్టులను రాజకీయ నాయకులు వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం వలన ఉపయోగం లేని ప్రాజెక్టుగా మారుతుందని చెప్పారు. 90 టీఎంసీలు మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉండటం వలన గ్రావిటీ మీద కాలువలకు నీటి సరఫరా జరిగే అవకాశం తగ్గిపోతుందని అన్నారు.

కేంద్రంపై పోరాడాలి

పాశం రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి

పోలవరం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండు హామీలు ఇచ్చిందని, వాటిలో ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మాణం ఒకటైతే... పోలవరానికి జాతీయ హోదా కల్పించడంతో పాటు దాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదేనంటూ మరొకటి అని గుర్తు చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందింతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అయితే వ్యవసాయ అభివృద్ధికి ప్రాజెక్టులు అవసరమనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. పోలవరం నిర్మాణం కోసం కేంద్రంపై రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఐక్యంగా పోరాడాలని కోరారు.

నిర్వాసితులకు పరిహారాన్ని అందించాలి

జంగాల అజయ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పరిహారాన్ని అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిని ఎదుర్కొంటారని హెచ్చరించారు. పోలవరం నిర్మాణమే ప్రధాన ఎజెండాగా సీపీఐ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు అభ్యుదయ గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్ని తిరుపతయ్య, పచ్చల శివాజీ, మేడా హనుమంతరావు, ఆరేటి రామారావు, ముప్పాళ్ల శివశంకర్ రావు, కాబోతు ఈశ్వరరావు, షేక్ వలి, బందెల నాసర్ జీ, జిల్లా సమితి సభ్యులు జంగాల చైతన్య, రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్‌కుమార్, నూతలపాటి చిన్న, కంచర్ల కాశయ్య, జాలాది జాన్‌బాబు, చల్లా మరియదాసు, నాయకులు చెవుల పున్నయ్య, గుర్రంకొండ సత్యానందం, బి.శశి, బీవీఆర్, నంబూరు శివారెడ్డి, జనసేన నాయకులు కడప మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

జీజీహెచ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ముస్తఫా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)ను గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి పేషంట్‌లకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఆసుపత్రికి కావాల్సిన పరికరాల వివరాలను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతిని అడిగి తెలుసుకున్నారు. కాన్పుల వార్డులో బాలింతల వద్ద డబ్బులు డిమాండు చేసి తీసుకుంటున్నారని ఫిర్యాదులు రావటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పరికరాలు కొరతగా ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని సూపరింటెండెంట్‌ను కోరారు. సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, అడ్మినిస్ట్రేషర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

హ్యాకథాన్‌లో వీవీఐటీ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు : బహుళ జాతీయ సంస్థ వర్చుని టెక్నాలజీస్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్లోబల్ హ్యాకథాన్ 'ఇంజనీరింగ్ ఈక్విటీ హ్యాక్స్'లో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీవీఐటీ) కళాశా లకు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థి మేఘన శ్రీరాం బృందం అత్యుత్తమ ప్రదర్శన కనబరచి మొదటి స్థానం సాధించడంతోపాటు 5 వేల అమెరికన్ డాలర్ల(రూ.4.17 లక్షలు) నగదు బహుమతిని దక్కించుకున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. రెండు విడతలుగా ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలలో ప్రపంచవ్యాప్తంగా 67 వేల మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ కనబరచిన 100 మంది విద్యార్థులకు రెండవ విడుతకు అర్హత సాధిచరాని, ఐదుగురు సభ్యులు గల మేఘన శ్రీరాం బృందం మొదటి బహుమతి గెలుచుకుందని వివరించారు. కళాశాలలో ఐటీ విభాగంలో ఫైనలియర్ చదువుతున్న మేఘన శ్రీరాం ఇప్పటికే వర్చుసా టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ సంస్థలలో నియామకాలు సాధించినదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేఘన శ్రీరాంను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జు నరెడ్డి, డీన్ ఆఫ్ ఎకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎస్.కుమారస్వామి, ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఆళ్ల కళావతి, ఉపాధికల్పనా, శిక్షణాధికారి డాక్టర్ యు.మాధవయ్య తదితరులు అభినందించారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-తెనాలి : తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థములను ఇంటి వద్దనే వేరు చేసి పురపాలక సంఘ ఆటోలకు అందించి, తెనాలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి పట్టణ ప్రజలు సహకరించాలని శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్వచ్ భారత్ మిషన్ వారు నిర్వహించే స్వచ్ మషాల్ మార్చ్‌లో భాగంగా స్వయం సహాయక గ్రూప్ సభ్యులు, రాజకీయ ప్రముఖులతో మంగళవారం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంత్ రావు, హెల్త్ ఆఫీసర్ కె.హెచ్.నిర్మల, మునిసిపల్ కౌన్సిలర్స్ జి.శ్రీసాయిహరేరామ్, ఎం.సువర్ణ రేఖా దేవి, ఎస్.విజయలక్ష్మి, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

తృణధాన్యాల ఆహారమే శ్రేయస్కరం

విశాలాంధ్ర-గుంటూరు : బియ్యం ఉత్పత్తులకు ముందు శతాబ్దాలు పాటు తృణధాన్యాలతో ఆహారం తీసుకున్న మనుషులు పూర్తి శారీరక దారుఢ్యంతో ఉండేవారని ఏమాత్రం హానికరం కానీ చిరుధాన్యాల ఆహార పదార్థాలను తీసుకోవటం అలవాటు చేసుకోవాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాలలో 'మిల్లెట్స్' ఆహారంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ ఉత్పత్తులు అన్ని రసాయనకాల ద్వారా మాత్రమే అందుతున్నాయని వాటిని తినడం ద్వారా అనేక రకాల రోగాల బారినపడి ఆసుపత్రుల ఖర్చుల కోసం జీవితాలను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుధాన్యాల వ్యవసాయంలో నీరు, శ్రమ, పెట్టుబడి అతి తక్కువగా ఉంటుందని చెప్పారు. ఔషధాలు ఆహారం కాకుండా ఆహారమే ఔషధంగా మారే విధానము తృణధాన్యాల సేవనం ద్వారా సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయంతో పాటు చిరుధాన్యాల ఆహారంకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా అంతర్జాతీయంగా 2023 సంవత్సరాన్ని 'ఇంటర్నేషనల్ మిల్లెట్స్ ఇయర్'గా ప్రకటించిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు చిరుధాన్యాలతో తయారుచేసిన బిస్కెట్లు, రాగి జావ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ విభాగం వైద్యురాలు డాక్టర్ ఉమా సుందరి, సోషల్ ఇంజనీర్ మన్నవ హనుమ ప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తాడువాయి నాగరామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కౌసల్యాదేవి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ యు.గిరిజ, ఎస్‌వీ పద్మజ, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KONDABOINA SRINU** (Old Name) S/o.(Late) KONDEBOINA NARAYANA, R/o. Door No.1-35-10, 6th Line, Maruthi Nagar, Gujjanagundla, Guntur - 522006, Andhra Pradesh, have changed my name to **KONDEBOINA SRINU.** Hereafter my name is known as **KONDEBOINA SRINU**.

'రక్తదాన శిబిరానికి' విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మోతడకలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రంగారావు అన్నారు. ఈ శిబిరానికి న్యూ ఎలైట్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ కొత్తమాసు దినేష్, జనరల్ ఫీజిషన్, డాక్టర్ కామేశ్వరి, డాక్టర్ లోకేష్, డాక్టర్ కార్తీక్ విచ్చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బ్లడ్ గ్రూప్ తెలియచేయటంతో పాటుగా మెడికల్ చెకప్ కూడా చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించింది మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.అరుణ, సూట్స్ కేర్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ సీహెచ్.కార్తీక్, వై.వెంకట్, ఎం.రాజా, జి.ప్రతాప్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

నేల వాలిన మొక్కజొన్న

విశాలాంధ్ర-తాడికొండ : ఇటీవల ఈదురుగాలులతో కురిసిన వర్షానికి మొక్కజొన్న జొన్న పంట నేల వాలింది. సాయంత్రం వేళల్లో ఉరుములతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులు వీచడంతో చేతికొచ్చిన పంట నేల వాలింది. రబీ సీజన్లో రైతులు 145 ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. కోసి ఓదెలపై ఉన్న శనగ పంట తడిసింది. రైతులు ఆందోళన చెందుతున్నారు.

తెలుగు రాష్ట్రాల పిల్లలకు సువర్ణావకాశం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు ఇప్పుడు డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌తో వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్-6 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 5 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. డ్రామా జూనియర్స్ సీజన్-6 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులతో పాటు సంగీతంపై మక్కువ గల వారికీ ఇదే చక్కని అవకాశం. ఇది 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సువర్ణావకాశం. జీ తెలుగు డ్రామా జూనియర్స్‌తో పాటు సింగింగ్ షో కోసం ఆడిషన్స్ నిర్వహించనుంది. ఈ నెల 31న విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించనున్నారు. వివరాలకు 9154984009 నెంబర్‌లో సంప్రదించవచ్చు. తదుపరి వారాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రముఖ నగరాలైన రాజమహేంద్రవరం, తిరుపతి, విశాఖపట్నం, నెల్లూరు, ఖమ్మం, హనుమకొండలలో కూడా ఆడిషన్లు నిర్వహించబడతాయి.

చరిత్ర సృష్టించిన నలుగురు అమ్మాయిలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు స్వర్ణాలను అంతర్జాతీయ పోటీల్లో సాధించి కొత్త చరిత్రను సృష్టించిన నలుగురు అమ్మాయిలను అవగాహన సంస్థ అభినందిస్తుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన మహిళల వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో మనదేశ మహిళా బాక్సింగ్ జట్టు నాలుగు పసిడి పతకాలతో ప్రపంచమంతా తలతిప్పి చూసేలా చేసిందని కొనియాడారు. హర్యానాకు చెందిన నీతూ, స్వీటీ, తెలంగాణా యువతి నిఖత్, అస్సామ్ అమ్మాయి లవ్లీనాలు తమ బాక్సింగ్ పంచ్‌లతో బలమైన ప్రత్యర్థులను మట్టికరిపించి దేశ ప్రతిష్టను ఇనుమడింప చేశారన్నారు. ఆరుసార్లు ప్రపంచ టైటిళ్ళు సాధించిన బాక్సర్ మేరీకోమ్ వారసులుగా బాక్సింగ్‌లో మరింతమంది యువతులు ముందుకొచ్చిన చారిత్రాత్మక సందర్భంగా పతకాల సాక్షిగా వెల్లడైనట్లు చెప్పారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు, పలకలూరు రోడ్‌లోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల దత్తత తీసుకున్న పలకలూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ 4వ రోజు కొనసాగింది. మంగళవారం తడి చెత్త-పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాంబిరెడ్డి పాల్గొని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.అనురాధ, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న కాలనీల్లో లే అవుట్స్ వారిగా నోడల్, హౌసింగ్ అధికారులు ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని హౌసింగ్, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్స్ వారిగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను అధికారులను, ఏమినిటి కార్యదర్శులను అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణపనులు వేగంగా జరగాలని, నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి లే అవుట్ నుంచి కాంట్రాక్టర్ ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయాలని, నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. లే అవుట్‌ల వారిగా పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని, ఏ సమస్య ఎదురైనా అధికారులు సమన్వయంతో పరిష్కరించి పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లే అవుట్‌ల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ.లు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, హౌసింగ్ ఈ.ఈ. శంకరరావు, నగరపాలక సంస్థ, హౌసింగ్ డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే హింసకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-గుంటూరు : సమాజంలో నానాటికి పెరిగిపోతున్న హింస ప్రవృత్తులకు ఆధ్యాత్మికత భక్తి భావనల ద్వారానే అడ్డుకట్ట వేయగలమని రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక విద్యానగర్‌లో కొలువున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో దశాబ్ద కాలంగా నిరంతరాయంగా ప్రతి నెల నాలుగవ వారంలో జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణ ఉత్సవంలో స్వామి వారి భక్తులు కోవెలమూడి రవీంద్ర, తాళ్ల వెంకటేష్ యాదవ్, సుఖవాసి శ్రీనివాసరావు తదితరులతో కలిసి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి పూజాక్రతువు, చాలీసా పారాయణంలో స్వయంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు కొల్లి బాలకృష్ణ మాట్లాడుతూ 108 సార్లు చాలీసా పారాయణంలో భక్తులు విశేషంగా పాల్గొంటారని చెప్పారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. బి.సత్యనారాయణ శాస్త్రి, కొల్లి అనిల్ కుమార్, శ్రీమన్నారాయణ మూర్తి, కొల్లి అరవింద్, కసుకుర్తి హనుమంతరావు, ఆలయ అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

మూడో విడత ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల : మూడవ విడత ఆసరాలో భాగంగా దుగ్గిరాల మండలంలో 1305 స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో సుమారు రూ.15 కోట్లు జమ చేశారని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలో మంగళవారం పసుపు మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు డ్వాక్రా రుణమాఫీలు చేస్తామని హామీ ఇచ్చి రుణమాఫీ చేయలేదన్నారు. గత బకాయిలను సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెల్లించి నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సుమారు రూ.40 కోట్లు ఒక్క వైఎస్సార్ ఆసరా కోసం కేటాయించారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ యుగంధర్, జడ్పీటీసీ సభ్యులు మేకతోటి అరుణ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, ఎంపీడీవో కుసుమ శ్రీదేవి, తహశీల్దార్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోరంపూడి గ్రామంలో ఈ సర్వే

విశాలాంధ్ర-దుగ్గిరాల: మోరంపూడిలో నీటి నుండి రీ సర్వే ప్రారంభమైందని స్థానిక తహశీల్దార్ కే మల్లేశ్వరి అన్నారు. గ్రామంలో మంగళవారం రి సర్వేపై గ్రామసభ నిర్వహించారు. మోరంపూడి గ్రామంకి సంబంధించి ఓఆర్ఐ మ్యాపులు వచ్చినవి. రైతులందరూ దగ్గరుండి సర్వే చేయించుకోవాలని తెలియజేశారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచి ఇత్తడి రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు కూచిపూడి సురేష్ బాబు, గ్రామ విఆర్ఓ రత్నకుమారి, గ్రామ సర్వేయర్ సునీత మండల ఆర్ఐ సతీష్, రైతులు హాజరయ్యారు.

వైద్య వృత్తి విశిష్టమైంది..

విశాలాంధ్ర-మంగళగిరి : సమాజంలో వైద్య వృత్తి విశిష్టమైనదని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి అన్నారు. మంగళగిరి పరిధి చిన్న కాకానిలోని ఎన్నారై మెడికల్ కళాశాల 2017-23 విద్యా సంవత్సరంలో వైద్య విద్య పూర్తి చేసిన 143 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్టు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. లక్ష్య సాధనలో నిరుత్సాహానికి గురికావద్దని, ఎప్పుడు సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 వైద్య కళాశాలలో రాబోతున్నాయని, వైద్య విద్యకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు. 'వృత్తి నిర్వహణలో మీ వద్దకు వచ్చే రోగులే మీకు అధ్యాపకులు' అని అన్నారు. గౌరవ ప్రధమైన వైద్య వృత్తిలో ఉన్నందున సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్మినిస్ట్రేటర్ మండల విష్ణువర్ధన్‌రావు, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రభోద్, డాక్టర్ ఫణీంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ దత్తత గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం దత్తత గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు పేర్కొన్నారు. ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 9 ఆధ్వర్యంలో ప్రాతూరులో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి మీద ఆధారపడిన కుటుంబ సభ్యులు రోడ్డున పడతారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని అన్నారు. వలంటీర్లు కొవిడ్ కొత్త వేరియంట్‌పై అవగాహన కల్పించి, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవాలని గ్రామస్తులకు సూచించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, వ్యవసాయ విభాగాధిపతి సెంథిల్ మురుగన్, డైరెక్టర్ పి.రత్నప్రసాద్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, సమన్వయకర్తలు పి.సురేష్, జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయంతోనే ఉత్పత్తి సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలు, పెరుగుతున్న జనాభాకు తగ్గ స్థిరమైన ఉత్పత్తిని సాధించాలంటే సుస్థిర వ్యవసాయంతోనే సాధ్యమని సంగం సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయస్థాయి కాన్ఫరెన్స్ రెండో రోజు మంగళవారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయమును సామాజిక, పర్యావరణ, ఆర్థిక రంగాలుగా విభజించవచ్చునన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను వినియోగిస్తున్నప్పుడు ఎదురయ్యే అడ్డంకులను గుర్తించడంతో పాటు వాటిని అధిగమించడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు పునరుత్పాదక శక్తిపై ఆధారపడటం, రసాయన ఎరువుల వినియోగం, వనరుల కొరత తగ్గించుకోవచ్చన్నారు. ధార్వాడలోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ఆర్ హంచినల్ మాట్లాడుతూ సీడ్ ఇండస్ట్రీలో ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సీడ్ ప్రొడక్షన్‌లో ఆధునిక మెలుకవలను వినియోగించి విస్తృత పరిశోధనలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-ఐఐఓఆర్ డైరక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథూర్ మాట్లాడుతూ పెరుగుతున్న దేశ జనాభాకు అవసరమైన వంట నూనెల్లో ఎక్కువ శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. గోధుమ, వరి, ఆహారపంటలు సాగు విస్తీర్ణంతో పోలిస్తే నూనె గింజల పంటల సాగు పెరుగుదల తక్కువేనని చెప్పారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరంలోని ఐసీఏఆర్-సీటీఆర్ఐ డైరక్టర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : CHITTOOR

ARC No.121/2021

Between: M/s Dhanalakshmi Srinivasan chit Funds (Andhra) Pvt. Ltd., TIRUPATHI Rep. by its Manager / Foreman ... Disputant

Vs.

K.Lakshmi Narayanamma & Others ...Opponents

Opponent No.4: Mr. G.Srinivasa Rao S/o.G.Venkatesulu, No.21-8-526, Opp. Kodanda Ramalayam, Gandhi Statue Centre, Koritepadu, Guntur- 522007

Please take notice that above dispute is posted to 21.04.2023 for your appearance before the above said Honourable Deputy Registrar of Chits, Chittoor at 10.30am either in person or through an advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.

Hg. Date: 21.04.2023

S.HARI PRASAD B.A., L.L.B., Advocate, Tirupati

Notice

IN THE COURT OF THE HON'BLE XI ADDL DIST JUDGE :: TENALI

M.V.O.P.No. 15/2022

Between:

Kasamsetty Sai Kishore - Petitioner

And

Konda Venkata Reddy & Others - Respondents

To,

R1) Konda Venkata Reddy, S/o. Sivaram Reddy, R/o. Door No. 2-22-4, Devinenivari Street, Nandulapet, Tenali Town, Guntur Dist.

(Owner of Car bearing No: AP 07 CB 0559)

పై నెంబరు ఓపిలో పిటీషనరు యాక్సిడెంట్‌కు నష్టపరిహారము కోరుచూ పిటీషను దాఖలు చేయగా సదరు ఓపిలో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీకోర్టు వారు **ది. 28-04-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం. 10.30 ని.లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజపై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 28-04-2023

జె. శ్రీనివాసరావు, పిటీషనరు తరపు అడ్వకేట్, తెనాలి, గుంటూరు జిల్లా

Notice

IN THE COURT OF THE HON'BLE XI ADDL DIST JUDGE :: TENALI

M.V.O.P.No. 30/2022

Between:

Dokku Srinivasa Rao - Petitioner

And

Kurri Srinivasa Reddy & Others - Respondents

To,

R1) Kurri Srinivasa Reddy, S/o. Rosi Reddy, R/o. Door No. 7-15, Kotha mallayapalem Village, Prathipadu, Guntur Dist.

(Owner of Bus bearing No: AP 07 TG 6730)

పై నెంబరు ఓపిలో పిటీషనరు యాక్సిడెంట్‌కు నష్టపరిహారము కోరుచూ పిటీషను దాఖలు చేయగా సదరు ఓపిలో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీకోర్టు వారు **ది. 28-04-2023** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం. 10.30 ని.లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజపై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 28-04-2023

జె. శ్రీనివాసరావు, పిటీషనరు తరపు అడ్వకేట్, తెనాలి, గుంటూరు జిల్లా

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా నిర్మాణం పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ డిమాండ్
- 2వ రోజు నిరసన దీక్షకు మద్దతు తెలిపిన సీపీఎం, టీడీపీ

విశాలాంధ్ర-నరసరావుపేట : పోలవరం ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని, నిర్వాసితులకు వెంటనే పరిహారం అందచేయాలని కోరుతూ నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద 2వ రోజు సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, ప్రముఖ వైద్యులు కొండపల్లి వెంకటేశ్వరరావు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షత వహించారు. నిరాహార దీక్షలను ఉద్దేశించి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రంలో నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, కేంద్ర జలవనరుల సంఘంతో ఆమలు జరిపి 1980లో శంకుస్థాపన చేయబడి, 2004లో ప్రారంభించి, 2014 రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ హోదా కల్పించారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైందని, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందని ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతున్నదన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోలవరం ప్రాజెక్టు కట్టాలని ప్రయత్నాలు చేస్తే నేడు ముఖ్యమంత్రిగా ఉన్న కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఎత్తు తగ్గిస్తామంటే నోరు మెదపకుండా మూగనోమునోస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం 175కు 175 సీట్లు రావాలని చెబుతున్న జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఏం మేలు జరిగిందని మీకు ఓట్లేస్తారని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, సాగునీటికి అవసరమైన రాష్ట్రానికి గుండెకాయగా ఉన్నటువంటి పోలవరం ప్రాజెక్టు 150 అడుగుల గరిష్ట నీటిమట్టంతో, 294 టీఎంసీల నీటి సామర్థ్యంతో 7.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, కోట్లాదిమంది తాగునీటిని, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పోలవరం ప్రాజెక్టు అనేకమార్లు సవరించిన తరువాత 2017-18 నాటికి అంచనా వ్యయం రూ.55,656.87 కోట్లలో, జల విద్యుత్తు కేంద్రానికి అయ్యే రూ.4,124.64 కోట్లు మినహా మిగిలిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాల్సి ఉండగా విభజన హామీలను విస్మరిస్తున్న మోదీ ప్రభుత్వం పోలవరంపై రోజుకొక షరతు విధిస్తూ నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేసి పోలవరాన్ని జాతికి అంకితం చేస్తానన్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలవరాన్ని మోదీకి తాకట్టు పెడుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా గోదావరి నది జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించడం ద్వారా కృష్ణా జలాలను కరువు పీడిత రాయలసీమలో చేపట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులకు నీటిని సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. పోలవరం సామర్థ్యాన్ని 150 అడుగుల నుంచి 90 అడుగులకు కుదించడం వల్ల ప్రాజెక్టు నీటి సామర్థ్యం తగ్గిపోయి బ్యారేజిగా మారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒకవైపు ఎగువ రాష్ట్రమైన కర్ణాటకలో రాష్ట్రానికి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్ తీర్పులకు విరుద్ధంగా ఎగువభద్ర నిర్మాణానికి పూనుకోవడమే కాకుండా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ సహకారంతో జాతీయ హోదా కల్పించడమే కాకుండా బడ్జెట్లో రూ.5300 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి పూనుకొని ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణ నదిపై ప్రాజెక్టులను స్మశాన వాటికలుగా చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నా జగన్ ప్రభుత్వం కళ్ళుండి గుడ్డి వారిలాగా నోరు ఉండి మూగ వాళ్ళలాగా కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితికి దిగజారిపోయారని విమర్శించారు. ప్రముఖ వైద్యులు కొండపల్లి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి జగన్ సర్కార్ ఇరువురు కలిసి రాష్ట్రాన్ని నిలువునా మోసం చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలను ఏకం చేయాలని అఖిలపక్ష కమిటీతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టిన ప్రాజెక్టులు నేను పూర్తి చేస్తానని మడమ తిప్పను మాట తప్పను అని చెప్పే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడంలో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్రంలోని అఖిలపక్ష పార్టీలతో కలిసి ఢిల్లీ పెద్దలపై పోరాటం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో వినుకొండ ఏరియా సీపీఐ కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సీపీఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, మహిళ సమాఖ్య జిల్లా నాయకురాలు చేరుకుపల్లి నిర్మల, సత్తెనపల్లి ఏరియా సీపీఐ కార్యదర్శి ఇరిమీయా, ఏఐటీయూసీ నాయకులు పేలూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు, వినుకొండ సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఆర్. వందనం, కొప్పరపు మల్లికార్జున, సోడాల సాంబయ్య, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, అంజిరెడ్డి, అంకమ్మరావు, నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి, ఆలీ, షేక్ గౌస్, ప్రజా నాట్యమండలి నాయకులు బి.నాగేశ్వరరావు, శేషయ్య, సామియేలు, దేవరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు రాజులతో పాటు సీపీఐ కార్యకర్తలు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. సీపీఎం నాయకులు శివకుమారి, ఆంజనేయ నాయక్, కొల్లి బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు మద్దత్తు తెలిపారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌గా యార్లగడ్డ

విశాలాంధ్ర-వినుకొండ : బీజేపీ వినుకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా యార్లగడ్డ లెనిన్ కుమార్‌ను నియమించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు కన్వీనర్‌లను నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ లెనిన్ కుమార్ మాట్లాడుతూ వినుకొండ అసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నా ఈ నియమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జోనల్ ఇంఛార్జి వేటుకురి సూర్య నారాయణ రాజు, జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు, జిల్లా ఇంఛార్జి దాసం ఉమామహేశ్వర రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్ల సత్యనారాయణ, గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్, పల్నాడు జిల్లా బీజేపీ కోర్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు.

కాలేజ్ అభివృద్ధికి నిధుల కేటాయించాలి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని శ్రీమతి గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో మంగళవారం 43వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, కాలేజి అభివృద్ధి కమిటీ మెంబర్ నిశ్శంకర శ్రీనివాసరావు హాజరయ్యారు. డిగ్రీ కాలేజి ఏర్పడి 44వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని.. నేను కూడా ఈ కాలేజి పూర్వ విద్యార్థినేనని.. ఇక్కడ చదవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇక్కడ చదుపుకున్న వారు గొప్ప వ్యక్తులుగా ఎదిగి అనేక రంగాల్లో రాణిస్తున్నారని.. వారందరినీ ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. చదువుతోబాటు సమాజం పట్ల సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు. డిగ్రీ కాలేజ్ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసం ఉందన్నారు.. కాలేజి ఆస్తులను, స్థలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలేజి అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని శ్రీనివాస్ అన్నారు. అనంతరం విద్యార్థులకు మెమొంటోస్ ప్రదానం చేశారు.

టీడీపీని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ స్టేట్ కోఆర్డినేటర్, మాజీ ఐపీఎస్ అధికారి సెక్షావలి అన్నారు. కొత్తపేటలోని లాయర్ సిద్దయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 4 ఎమ్మెల్సీ స్థానాలు గెలిచినందుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నారా లోకేష్ యువ గళం పాదయాత్రను ప్రతి ఒక్కరూ ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గంలో నూర్ భాషా సోదరుల ఓట్లు దాదాపు 20వేల వరకు ఉన్నాయని అందరూ సంఘటితంగా ఉండి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, లాయర్ సిద్దయ్య, కే ఈశ్వరయ్య, వేల్పూరు మస్తాన్, ఎస్ ఫరీద్, ఎస్.కే మస్తాన్, ఎస్.కె అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ పనుల్లో ఎప్పటి కప్పుడు పురోగతితో పాటు ఉపాధి కూలీల సంఖ్యను పెంచి ప్రతి జాబ్ కార్డుకు 100 రోజుల పని కల్పించేలా సిబ్బంది కృషి చేయాలని డ్వామా పిడి గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 80 లక్షల పని దినాలు కల్పించామని, అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరానికి 85 లక్షల వరకు పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు 50 వేల మంది జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులకు హాజరవుతున్నారని, ఏప్రిల్ ఒకటి నుండి లక్ష వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. చెరువులలో పూడిక తీయడం, కాలువలు, కుంటలు తదితర పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా ఉపాధి కూలీల వేతనం జమ కాలేదని విలేకరులు అడుగగా, అవి కేంద్ర పరిధిలో ఉన్నాయని త్వరలో జమవుతాయని తెలియజేశారు. ఆయన వెంట ఏపీడీ బూసిరెడ్డి, ఏపీవో ఎంవివి.రాజు ఉన్నారు.

కంటి వెలుగు పథకం ఓ వరం

విశాలాంధ్ర-దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకం... అవ్వ-తాతలకు ఓ వరంలాంటిదని సర్పంచ్ మమ్ము శివరామకృష్ణ అన్నారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాజానగరం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇంటింటి వైద్యం కార్యక్రమంలో భాగంగా అవ్వ-తాత కంటి వెలుగు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్. జి.లావణ్య కంటి చూపు పరీక్షలు జరిపారు. కొంతమందికి కంటి అద్దాలకు ఎంపిక చేశారు. కృష్ణ, బాణావత్తు కోటా నాయక్, దంతాల అచ్చయ్య, హెచ్ఈ.కె.పద్మావతి, సూపరువైజర్ ఎండి రెహమాన్, ఎంపిహెచ్ఎస్ లలితకుమారి, హెచ్ వి.పి. శ్రీలక్ష్మీసుబోధ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-దుర్గి : ఓబులేశునిపల్లె గ్రామంలో మంగళవారం కురిసిన వర్షం కారణంగా పిడుగు పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పత్తిపాటి రామయ్య, మహమ్మద్ హుస్సేన్ జేసీబీ డ్రైవర్లకు తీవ్ర గాయాలైనందున నర్సరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మెల్యే శ్రీదేవి సస్పెన్షన్‌ను స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రకటన వెలువడిన క్రమంలో దళిత సామాజిక వర్గానికి చెందిన తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని అధిష్ఠానం పార్టీ నుంచి సస్పెన్షన్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఆమెపై వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని వైఎస్సార్‌సీపీ దళిత నేతలు అన్నారు. ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి కాకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఉంటే తాము ఖండిస్తున్నామన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీదేవిపై అనుచిత వ్యక్తులు చేసి ఆమె వ్యక్తిత్వంతో పాటు ఆమె కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం తగదని, వైసీపీ అధిష్ఠానం స్పందించాలన్నారు. మాదిగల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని, దీనిని వేరే విధంగా భావించకుండా మాదిగల మనోభావాలకు విలువ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఇప్పటికైనా పార్టీపై, అధిష్ఠానంపై విమర్శలు చేయకుండా పరిపాలన యధావిధిగా కొనసాగించాలని సూచించారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు పెడతామని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేసేందుకు సిద్ధమన్నారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పచ్చల శ్యామ్ బాబు, కార్యదర్శి ఈపూరి ఆదాం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈపూరి రవి, ఆంధ్రప్రదేశ్ మాదిగ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కొదమల కుమార్, ఎంఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతపూడి సాంబయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అధ్యక్షుడు పులి దాసు, వైసీపీ నాయకులు పులివర్తి రాంబాబు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఆటల పోటీలు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఏప్రిల్4న పల్నాడు జిల్లా ఆవిర్భావం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించే సందర్భంగా కలెక్టర్స్ క్రికెట్ ట్రోఫీ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఆవిష్కరించారు. క్రికెట్ సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకి పిడి, డ్వామ జోసఫ్ కుమార్ ప్రాతినిధ్యం వహించనుండగా జనరల్ పబ్లిక్ యువత నుంచి చీఫ్ కోచ్ శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహించనున్నారని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులలో షటిల్ బ్యాడ్మింటుకు సంబంధించి పిడి, డిఆర్‌డిఏ బాలు నాయక్, చెస్‌కు సంబంధించి డాక్టర్ పి.సునీల. డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ, త్రో బాల్‌కి సంబంధించి జీ వరలక్ష్మి, సివిల్ సప్లై డిఎం, క్విజ్ కాంపిటీషన్ సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారి కే వినాయకం, మ్యూజిక్ సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ మురళి, సింగింగ్ కాంపిటీషన్ సంబంధించి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల్ నాయుడు, అదేవిధంగా ఫన్ గేమ్స్ సంబంధించి జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ పి.రాధా రాణి ప్రాతినిధ్యం వహించనున్నారు. వివిధ అంశాలలో ప్రభుత్వ ఉద్యోగుల మధ్య క్రీడల పోటీలను ప్రారంభించారు.

బీజేపీ మాచర్ల నియోజకవర్గ కన్వీనర్‌గా నాసరయ్య

విశాలాంధ్ర-మాచర్ల: భారతీయ జనతా పార్టీ మాచర్ల నియోజకవర్గం కన్వీనర్‌గా పట్టణానికి చెందిన గుమ్మడి నాసరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పంపిన నియామక పత్రాన్ని అందుకున్నారు. గుమ్మడి నాసరయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పజెప్పడం సంతోషంగా ఉందన్నారు. తన పరిధిలోని అన్ని మండలాలు, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన పదవికి సహకరించిన జోనల్ ఇంచార్జ్ వేటుకూరి సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు, జిల్లా ఇన్చార్జి దాసరి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు, కోర్ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించండి

విశాలాంధ్ర-కారెంపూడి: విద్యార్థులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహశీల్దార్ జి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బాల యోగి గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన మాట్లాడుతూ మెనూ ఆధారంగా భోజనం అందించాలన్నారు. హాస్టల్లో ఉన్న బియ్యం స్టాక్ ను ఆయన పరిశీలించారు. హాజర పట్టికను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలన్నారు. పరిసరాలను పరిశీలించి పరిసర వాతావరణం శుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని విద్య ద్వారానే మీరు బంగారు భవిష్యత్తు సాధించగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి సత్య ప్రసాద్, విఆర్‌ఓలు కృష్ణ ప్రసాద్, వెంకటేష్ బాబు, ప్రిన్సిపాల్ యమ్ వనపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధ మహిళ మృతి

విశాలాంధ్ర-దుర్గి: కాకిరాల గ్రామ పంచాయతీ పరిధిలోని మించాలపాడులో సోమవారం మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో పొలంలో ఓ వృద్ధ మహిళ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగుచూసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై సతీష్, సిఐ జయకుమార్, డియస్పి జయరామ్ వెంకట ప్రసాద్ వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. పోలీసుల వివరాల ప్రకారం ఏర్రగొళ్ళ వెంకట్రావమ్మ వయస్సు 62 సంవత్సరాలు. భర్త హనుమయ్య యాదవ కులస్తులు. మించాలపాడు గ్రామానికి చెందిన వారన్నారు. భర్యాభర్తలకు పొలం విషయంలో కుటుంబ మనస్పర్థలు, ఇతర కారణాలు వున్నట్లు బంధువులు తెలిపారన్నారు. గురజాల గ్రామానికి చెందిన వెంకట్రావమ్మ తమ్ముడు జిలుగు వీరయ్య మాత్రం భర్తే అనుమానంతో కొట్టి హత్య చేశారని పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతదేహా నికి మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేశారన్నారు. వీరయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. వీరికి ఐదుగురు కుమారులు ఉన్నారు.

15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాలలో కూలీల సంఖ్య పెరిగితే మెటీరియల్ కాంపొనెంట్ పెరుగుతుందని తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి నిధులు మంజూరవుతాయని డ్వామా పిడి జోసఫ్ కుమార్ అన్నారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలలో 2021-22 ఆర్థిక సంవత్సరాలలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి పనులపై మంగళవారం అధికారులు సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌పిలు పంచాయతీ వారీగా నివేదికలు చదివి వినిపించారు. ఎస్ఆర్పీ ఇదుబిల్లి పున్నప నాయుడు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరాల కాలంలో 428 పనులకు గాను రూ. 8 కోట్ల 95 లక్షల 43 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, పనులలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి సిబ్బంది, ఫీల్డు అసిస్టెంట్లకు కలిపి రూ. 5వేలు అపరాధ రుసుము, చేపట్టిన పనులకు సంబంధించి రూ.14వేల 5వందలు రికవరీ విధించడం జరిగిందని తెలిపారు. మండలంలోని 14 పంచాయతీలో రెవెన్యూ ప్లాంటేషన్ కింద రూ.18లక్షల 27వేలతో 10290 మొక్కలు నాటామని, ప్రస్తుతం 2700 మొక్కలు ఉన్నాయని, రూ.15లక్షల 24 వేలు విలువైన 7540 మొక్కలు చనిపోయినాయని, 15 రోజుల వ్యవధిలో మొత్తం మొక్కలు నాటాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. లేనియెడల రికవరీ విధించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, జెడ్పీటీసీ పారా హైమావతి, ఎస్ఆర్పీ పున్నప నాయుడు, ఏపీడీ బూసిరెడ్డి, ఎంపిడివో పేరుమీన శీతారామయ్య, ఏపీవో ఎంవీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంక్షేమ పథకాలు రద్దు చేసిన వైసీపీ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు రద్దుచేసి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రాష్ట్ర బీసీ సెల్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. మంగళవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్ రెడ్డి రద్దు చేశారని, నాలుగు సంవత్సరాల వైసీపీ పరిపాలనలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీరం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నాయి బ్రాహ్మణ సంగీత విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే వారిని పెళ్ళికానుక పథకం ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయం, ఒకటో తరగతి నుంచి పీజీ దాకా చదివే విద్యార్థులకు ప్రభుత్వం పథకాలని వర్తించేయవని ఆయన గుర్తుచేశారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత నందమూరి తారక రామారావు కోటి రూపాయల నిధులతో 1986లో నాయి బ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధి కోసం ఫెడరేషన్ ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులు ఆదుకున్నారని చంద్రబాబు నాయుడు హయాములో రూ.70 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందని అలాగని ఆదరణ పథకం ఏర్పాటుచేసి నాయి బ్రాహ్మణులు ఆదుకున్నారని సంఘాలుగా ఏర్పడి ఒక్కో సంఘానికి రూ.30 లక్షలు ఇవ్వటం జరిగిందని గంగాధర తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన అన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-పెదకూరపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి 75 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అవసరాల నిమిత్తం ఎన్నారై భాను ప్రకాష్ మంగళవారం పరీక్షా సామాగ్రి పరీక్ష అట్టలు, జామెంట్రీలు, స్కేలు, పెన్ను, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయరావు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు మాగులూరి కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, కిరణ్ కుంచనపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కంబాల నాగేశ్వరరావు లేని లోటు తీర్చలేనిది

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల పరిధిలోని మాదిపాడు గ్రామనికి చెందిన పోస్ట్ మాస్టర్ కంభల నాగేశ్వరావు గుండె పోటుతో మృతి చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కొమ్మాలపాటి శ్రీధర్, ఆయన కుమారుడైన కోటేశ్వరావుతో ఫోన్ ద్వారా తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఆయన భౌతిక కాయానికి నాయకులు నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, నియోజకవర్గ సీనియర్ నాయకులు గంధం కోటేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి షేక్ కాసుల జిల్లా బీసీ నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు, మాదా సీతారామయ్య, పోలిశెట్టి పుల్లారావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, షేక్ రంజాన్, షేక్.జాన్ సైదా, షేక్ మౌలాలి, ఆవుల రాంబాబు, తోట శ్రీను తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించినారు.

ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముప్పైఆరు ఉపగ్రహాలను మోసుకెళ్ళే అత్యంత బరువైన పేలోడ్ రాకెట్ మిషన్ ఎల్‌వీఎం-3 వన్‌వెబ్ ఇండియా-2ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను అవగాహన సంస్థ అభినందిస్తుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి చెప్పారు. భారత అంతరిక్ష చరిత్రలో ఈ విజయం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. అంతరిక్ష ప్రయోగాలలో ఇస్రో మరోమైలు రాయిని అధిగమించిందని ప్రశంసించారు. రాకెట్ ప్రయోగ విజయం ఇస్రో స్థాయిని మరింత ఉన్నత స్థాయికి పెంచిందని, ఇస్రో శాస్త్రవేత్తలు రెట్టించిన ఉత్సాహం ముందుకు సాగాలని అన్నారు. యూకేకు చెందిన 36ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలోకి పంపటాన్ని దేశ ప్రజలందరూ గమనించి సంతోషంతో పులకించిపోయారని కొనియాడారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని, కేంద్ర ప్రభుత్వం అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మున్సిపల్ డ్రాఫ్ట్ రూల్స్‌ను జిల్లా యూనిట్‌గా ప్రతిపాదించడం తగదు: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వం ప్రతిపాదించిన మున్సిపల్ ఎడ్యుకేషనల్ సర్వీస్ డ్రాఫ్ రూల్స్‌లోని లోపాలను సవరించాలని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్టీయూ రాష్ట్ర సంఘం సూచన మేరకు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మున్సిపల్ సర్వీస్ రూల్స్ ముసాయిదాపై స్థానిక ఎస్టీయూ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర, పట్టణ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు సీనియర్ నాయకులు, మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొని ముసాయిదాపై చర్చించి మార్పులు చేర్పులు కోరుతూ పలు అంశాలను ప్రతిపాదించారు. వాటిలో మున్సిపాలిటీని ఒక యూనిట్‌గా, కార్పొరేషన్‌ను ఒక యూనిట్‌గా తీసుకొని బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, ఉపాధ్యాయ బదిలీలలో పుర/నగర పాలక పరిధిలోని వార్డును యూనిట్‌గా తీసుకొని బదిలీలను లాంగ్ స్టాండింగ్‌తో జరపాలని, ప్రతి పురపాలక సంస్థ పరిధిలో అర్బన్ ఎంఈఓ, అర్బన్ డిప్యూటీ ఈఓ పోస్టులను మంజూరు చేసి సీనియారిటీ ప్రాతిపదికన మున్సిపల్ ఉపాధ్యాయులచే భర్తీ చేయాలని, మున్సిపల్ పాఠశాలల్లో రెండు మీడియంలు ఉండాలని, పురపాలక పరిధిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందిని కొనసాగించాలని, మున్సిపల్ సర్వీస్ రూల్స్ అమలుకు ముందు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, ప్రమోషన్‌లు, నియామకాల నిష్పత్తి 70 : 30గా ఉండాలని, హెచ్ఎం అకౌంట్ టెస్ట్ ఉత్తీర్ణులైన వారికి ఈఓ, జీఓ పరీక్షల నుంచి మినహాయింపునివ్వాలని కోరారు. ఎస్ఏ, హెచ్ఎం పోస్టులను నెలవారీ పదోన్నతులతో భర్తీ చేయాలని, కార్పొరేషన్, మున్సిపాలిటీల్లోని ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గత బదిలీలలో మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌కు, కార్పొరేషన్ నుంచి మున్సిపాలిటీకి బదిలీ అయినవారికి సీనియారిటీ నష్టపోకుండా డీఎస్సీ వారీగా సీనియారిటీ వర్తింపచేయాలని, నగర మున్సిపల్ ఉపాధ్యాయుల మునుపటి పర్యవేక్షణ, పరిపాలన విధానం కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.జోజప్ప, నాయకులు ప్రసాద్, డేవిడ్, విజయబాబు, అనిల్ కుమార్, శ్యాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు

విశాలాంధ్ర-వినుకొండ: బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్లో మంగళవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని 672 గ్రూపు సంఘాల కు రూ.4,34,23,604 చెక్కును అర్హులైన మహిళలకు అందజేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచింది ప్రజా సేవ చేయడానికి మాత్రమేనన్నారు అభివృద్ధిలో వినుకొండ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందని పది తరాలు గుర్తుండే విధంగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. విద్య వైద్యం అన్ని రంగాల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తానని, ఇప్పటికే వినుకొండ పట్టణం శివారు ప్రాంతాలలో పలు ప్రజా ప్రయోజనాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు. ఈ ఆసరా పథకం సంబరాలకు హాజరైన మహిళలను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని. ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగకుండా ముందుకు తీసుకు వెళ్లటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా. యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి. వైసీపీ నాయకులు. కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వేదికను బహిష్కరించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలో జరుగుతున్న 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను బహిష్కరిస్తున్నట్లు జెడ్పీటీసీ పారా హైమావతి అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా గ్రామాలలో సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహిస్తున్నారని పీడీ జోసఫ్ కుమార్‌కు లిఖితపూర్వకంగా మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు మాటలు విని అధికారులు ప్రోటోకాల్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులే ఇతరుల ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ తనిఖీ గ్రామసభలకు సర్పంచ్లను అహ్వానించకుండా తమకు అనూకూలమైన వారిని పిలుచుకుని తూతూ మంత్రంగా నిర్వహించారని, అలాగే సమాజిక తనీఖీ ప్రజా వేదికకు రావాలని నాకు మంగళవారం ఉదయం 7 గంటలకు నోటీసులు అందజేశారని తెలిపారు. గ్రామాలలో లేని వ్యక్తులకు మస్టర్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కొత్తలూరు సర్పంచ్ గుంటూరు నాగమల్లేశ్వరి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, గద్దే మస్తాన్‌రావు, చింతా గంగయ్య, గోరింట్ల హనుమంతరావు, బత్తుల వెంకటేశ్వర్లు, పారా హనుమంతరావులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పురపాలక సంఘ పరిధిలోని 19, 20, 35, 36, 37, 38 వార్డులకు సంబంధించిన వైఎస్సార్ ఆసరా 3వ విడత నిధుల పంపిణీ కార్యక్రమం తెనాలి పట్టణం 37వ వార్డులోని సాయి స్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ఛైర్‌పర్సన్ ఖాలేద నసీమ్, తెనాలి కమిషనర్ ఎం.జశ్వంతరావు, కౌన్సిల్ సభ్యులు కొల్ల గురువు, చుండూరు సాయి, గొడవర్తి హరేరామ్, గుర్రం హేమలత, మల్లెబోయిన స్వర్ణరేఖ, వీర్లపాటి విజయలక్ష్మి, మెప్మా సీఎంఎంలు, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు. ఆరు వార్డులకు సంబంధించి 1824 సంఘ సభ్యులకు రూ.1.45 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అందజేశారు. పట్టణంలోని వైఎస్సార్ ఆసరా 3వ విడతగా 14656 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.11.97 కోట్ల లబ్ధి చేకూరడం జరిగింది.

గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి హిందుస్మశాన వాటికాలోని గంజాయిని ఎస్ఈబీ సీఐ మారయ్య బాబు ఆధ్వర్యంలోని బృందం స్వాధీనం చేసుకుంది. రాబడిన సమాచారం మేరకు నిఘా ఏర్పాటు వలపన్ని ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.1/2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారిని గ్రామంలో ఉన్న రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు. నిందితులు పెదవడ్లపూడి, భగత్‌సింగ్ నగర్, బాప్టిస్ట్ పేటలకు చెందిన వారు..దిలీప్ వెంకట నాగార్జున పెదవడ్లపూడి, వై.గణేష్ భగత్‌సింగ్ నగర్, బి.రవీ మంగళగిరి బాప్టిస్ట్‌పేటకు చెందిన వారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఈబీ సీఐ మారయ్యబాబు హెచ్చరించారు. ఈ దాడులలో సీఐ మారయ్య బాబు, ఎస్సై మల్లిఖార్జున్, హెడ్ కానిస్టేబుల్ పద్మజా, పీసీలు ఎ.శ్రీనివాసరావు, రమేష్, హనుమంతు, రజని తదితరులు పాల్గొన్నారు.

గుంతలు లేకుండా చూడండి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక మార్కెట్ సెంటర్ దగ్గరలో గల విజయవాడ హైవే రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద గుంతలు లేకుండా చూడాలని ది తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం సంఘం ఆధ్వర్యంలో గుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శివకోటేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే అధికారులు స్పందించి గుంటలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బొమ్మదేవర వెంకటేశ్వరరావు, నారయణం కమల్‌కుమార్, రావూరి శివ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, అబ్రహం లింకన్, వాకా పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే పోరాటం ఉధృతం

దీక్షలో ప్రసంగిస్తున్న జల్లి విల్సన్ తదితరులు

- ప్రాజెక్టు నిర్మాణం ఎత్తు తగ్గితే ఉత్తరాంధ్ర ఏదారో
- రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో కేంద్రపై ఒత్తిడి పెంచాలి
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీఎం జగన్ మౌనం
- సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే పోరాటం ఉధృతం చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హెచ్చరించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం బాపట్ల కలెక్టరేట్ రోడ్‌లో సమూహిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టును నీటి సామర్థ్యం తగ్గించే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తిస్థాయి 45.72 మీటర్ల నీటిమట్టంతో నిర్మించి ఆంధ్రప్రదేశ్‌లో నీటి కొరతను తీర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం కేంద్ర జలవనరుల సంఘం చేత ఆమోదం తెలపబడి 1980లో శంకుస్థాపన చేసి 2005లో ప్రారంభించారని అన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ హోదా కల్పించిన పోలవరం ప్రాజెక్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై ప్రాజెక్టు పూర్తికి నోచుకోకపోగా సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతున్నదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోలవరం ప్రాజెక్టు కట్టాలని ప్రయత్నించినా ఆయన కుమారుడు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఎత్తు తగ్గిస్తామంటే నోరు మెదపకుండా మూగనోమునోస్తున్నారా అని విల్సన్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవి కోసం 175 కు 175 అసెంబ్లీ సీట్లు రావాలని చెబుతున్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అవసరమైన తాగు, పరిశ్రమలకు నీటి సౌకర్యం, రైతులకు సాగునీరు రాష్ట్రానికి గుండెకాయగా ఉన్న పోలవరం ప్రాజెక్టు 150 అడుగుల గరిష్ట నీటి మట్టంతో నిర్మించాలన్నారు. అదేవిధంగా 294 టీఎంసీల సామర్థ్యంతో 7.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, కోట్లాదిమంది తాగునీటిని, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పోలవరం ప్రాజెక్టు అనేకమార్లు సవరించిన తరువాత 2017-18 నాటికి అంచనా వ్యయం 55,656.87 కోట్లలో, జల విద్యుత్తు కేంద్రానికి అయ్యే 4,124.64 కోట్లు మినహా మిగిలిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాల్సి ఉండగా విభజన హామీలను విస్మరిస్తున్న మోడీ ప్రభుత్వం పోలవరంపై రోజుకొక షరతు విధిస్తూ, నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసి పోలవరాన్ని జాతికి అంకితం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలవరాన్ని మోడీకి తాకట్టు పెడుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా గోదావరి నది జనాలను కృష్ణా బేసిన్‌కు తరలించడం ద్వారా కృష్ణా జలాలను కరువు పీడిత రాయలసీమలో చేపట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, వెలుగొండ ప్రాజెక్టులకు నీటిని సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.

పోలవరం సామర్థ్యాన్ని 150 నుండి 90 అడుగులకు కుదించడం వల్ల ప్రాజెక్టు నీటి సామర్థ్యం తగ్గిపోయి బ్యారేజిగా మారి రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఒకవైపు ఎగువ రాష్ట్రమైన కర్ణాటక బీజేపీ ప్రభుత్వం బచావత ట్రిబ్యునల్ తీర్పులకు విరుద్ధంగా ఎగువభద్ర నిర్మాణానికి పూనుకోవడమే కాకుండా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ సహకారంతో జాతీయ హోదా కల్పించడమే కాకుండా బడ్జెట్లో రూ. 5300 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణానికి పూనుకొని ఆంధ్రా ప్రాంతాన్ని స్మశాన వాటికగా చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కళ్లుండి గుడ్డి వారిలాగా నోరు ఉండి మూగవాళ్లలా తయారయ్యారని విమర్శించారు. ఇటు కృష్ణా జలాలు, అటు గోదావరి జలాలు రాబట్టడంలో, నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి నిధుల కేటాయించడంలో నిర్లక్ష్యంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. మోడీ,జగన్ ఇరువురు కలిసి రాష్ట్రాన్ని మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలను ఏకం చేయాలని అఖిలపక్ష కమిటీతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టిన ప్రాజెక్టులు నేను పూర్తి చేస్తానని చెప్పి మడమ తిప్పను మాట తప్పను అని చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు తాగునీరు సాగునీరు అందించడంలో చిత్తశుద్ధి చూపించాలని జల్లి విల్సన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె.బి. శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా,సీపీఐ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు సి.హెచ్. ప్రకాష్ బాబు, నాయకులు ముత్తిరెడ్డి. శ్రీనివాస్, మామిడిబత్తుల.అశోక్, షేక్. జిలాని పాల్గొన్నారు.

మహిళా రైతు సంఘాలు సేవలందించాలి

విశాలాంధ్ర-అద్దంకి : వ్యవసాయ రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మంచి పద్ధతులను అవలంభిస్తూ మంచి దిగుబడిని పొందే విధంగా రైతులను చైతన్య పరుస్తూ మహిళా రైతు సంఘాలు పనిచేయాలని వెలుగు పథకం ఏపీఎం కోటేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాయితీ కూడిన రుణాలు, వ్యవసాయ పనిముట్లు, సూచనలు,సలహాలు ఇవ్వడం కొరకు మహిళలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాలను మహిళా రైతులు ఉపయోగించుకొని వ్యవసాయంలో అధునాతన పద్ధతులు పాటిస్తూ గిట్టుబాటు ధర పొందేవిధంగా ఎఫ్‌పిఓలు ఉండాలన్నారు. అనంతరం నూతనంగా 5మంది మహిళలతో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఎన్నుకున్నారు.

బక్కావారిపాలెంలో మీ మాట నా బాట

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి పంచాయితీ బక్కావారిపాలెం గ్రామంలో మంగళవారం టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ మీ మాట నా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,సంచి, కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నానని ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. అవకాశం ఇస్తే అవినీతికి తావులేని పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. మొదటి నుండి దళితులకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వైసీపీ ప్రభుత్వంలో దళితులకు చాలా అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు తదితరులున్నారు.

బోడి వంద రూపాయల చీర కావాలా..



విశాలాంధ్ర - కర్లపాలెం : సీఎం జగన్మోహన్‌రెడ్డి 10 చీరలు కొనుక్కునే శక్తి ఇచ్చాడు మనకెందుకమ్మ బోడి 100 రూపాయల చీర అంటూ ఎమ్మెల్యే కోన రఘుపతి టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ నియోజకవర్గంలో ఇంటింటికి పంపిణీ చేస్తున్న చీరలపై చమత్కరించారు. కర్లపాలెంలో మంగళవారం జరిగిన వైఎస్సార్ ఆసరా కార్యక్ర మంలో ఎమ్మెల్యే కోన పాల్గొని మాట్లాడుతూ మండలంలో 1079 గ్రూపులు రూ. 9.81 కోట్లు నగదు మూడవ విడతలో విడుదల చేసినట్లు తెలిపారు. అమ్మఒడి కింద రూ. 15 వేలు జగన్ ఇస్తున్నాడు నువ్వు ఏమీ ఇస్తావని ప్రజలు చంద్రబాబును ప్రశ్నిస్తున్నారన్నారు. వాలంటీర్ ఎందుకు అని ప్రశ్నించిన టీడీపీ నేడు మేము కొనసాగిస్తామని చెపుతున్నారన్నారు. దేశం మొత్తం సీఎం వైఎస్ జగన్ పాలన వైపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ యారం వనజ, సర్పంచ్ నక్కా లలితకుమారి తదితరులున్నారు.

రైతుల వివరాలు నమోదు చేయండి



విశాలాంధ్ర - బల్లికురవ : ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు 33 శాతానికి పైగా నష్టపోయిన రైతుల వివరాలను మాత్రమే నమోదు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్విపి కుమారి అన్నారు. మంగళవారం పంట నష్టపోయిన రైతుల వివరాలను తెలుసుకునేందుకు వీఆర్వోలు,విఏఏ,సర్వేర్లు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చీరాల వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకున్న వారి వివరాలను మాత్రమే నమోదు చేసి,ఈ నెలాఖరు లోపు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతులు వివరాలను ప్రదర్శించాలన్నారు. రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రకారం ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌లో 149వ రోజు మంగళవారం 300 మందికి అన్నదానం చేశారు. డాక్టర్ డి.మల్లికార్జునరావు జ్ఞాపకార్థం వారి కుమారులు డి రామ్మోహన్ రావు నేతృత్వంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నా క్యాంటీన్ ద్వారా వందలాదిమంది రిక్షా కార్మికులు, ఇతర పనులు చేసుకునే వారు మధ్యాహ్నం ఉచిత భోజనం చేసి వారి కడుపు నింపుకోవడం ఆనందంగా ఉంటుందని నిర్వాహకులు, టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ ను నిర్వీర్యం చేసినప్పటికీ నిరుపేదల పక్షాన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నరేంద్రవర్మరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, పరిచర్య చేస్తున్న సిబ్బందికి అన్నా క్యాంటీన్ అభివృద్ధికి చొరవ చూపిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వేగేశన తెలిపారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం: ఎస్పీ



విశాలాంధ్ర - బాపట్ల : మాదక ద్రవ్యాల జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక నిఘాతో పనిచేస్తుందని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లాలో నమోదైన గంజాయి కేసులపై పోలీస్ అధికారులతో మంగళవారం ఎస్పీ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 2023వ ఏడాదిలో మొత్తం 20 కేసులలో సుమారు 637 కేజీల176 గ్రాములు గంజాయిని సీజ్ చేసి 70 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఇటీవల గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నవారిని అదుపులోకి తీసుకుని వారి ద్వారా గంజాయి సరఫరా, విక్రయించే ముఠాలను అదుపులోకి తీసుకున్న మార్టూరు సీఐ షేక్.టి. ఫిరోజ్, మార్టూరు ఎస్సై కమలాకర్‌లను అభినందిస్తున్నామన్నారు. గంజాయి నిర్మూలన మీద నిరంతర దాడులు చేస్తున్నామని ఈ క్రమంలో మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 19,24 తేదీలలో అక్రమంగా రవాణా చేస్తున్న 140 కేజీల, 180 గ్రాముల భారీ మొత్తంలో గంజాయిని, రవాణాకు ఉపయోగించిన వాహనాలని సీజ్ చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. మార్టూరు సీఐ షేక్ టి. ఫిరోజ్, ఎస్సై కమలాకర్‌లు చింతపల్లి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన బుదరల్ల సోము లింగంబుజ్జి, గొలుగొండ మండలం తల్లచేడికడ గ్రామానికి చెందిన నడిగట్ల గోపాలకృష్ణలను ఈనెల 26వ తేదిన అరెస్ట్ చేశారన్నారు. మరొక కేసులో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన సయ్యద్ రజాక్, గొర్రెపూడి వెంకటరమణ, కోసిరెడ్డి వీరబాబు, అడబల వీరబాబులను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి రవాణాలో చెన్నై ప్రాంతంలో ఉన్న వారిని గుర్తించామన్నారు. జిల్లాలో గంజాయిని అరికట్టే లక్ష్యంగా నిరంతరం గంజాయి విక్రయదారులపై నిఘా ఉంచి, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి గంజాయి ఉన్న ప్రదేశాలలో మెరుపు దాడులు నిర్వహించి గంజాయి కలిగి ఉన్న నిందితులను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో గంజాయి మీద ఉక్కుపాదం మోపి సమూలంగా అరికట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో రేపల్లె,చీరాల, బాపట్ల డీఎస్పీలు టి. మురళి కృష్ణ, పి.శ్రీకాంత్, ఏ.శ్రీనివాసరావు, డి.సి.ఆర్.బి సీఐ బాలమురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదయిన కేసుల వివరాలు, వాటి పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్‌ను స్వయంగా పరిశీలించి ఆయా కేసులలో దర్యాప్తు, నిందితుల అరెస్ట్, ఛార్జిషీటు దాఖలు, వంటి విషయాలలో పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టాలన్నారు. కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా నడుచుకోవాలని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు దర్యాప్తులో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాపట్ల డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ ఎ.వి రమణ, డి.సి.ఆర్.బి సీఐ పి.బాలమురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



విశాలాంధ్ర - భట్టిప్రోలు : గ్రేస్ ఫౌండేషన్ ఛైర్మన్ కైతేపల్లి షాలేంరాజు సేవలు ఆదర్శనీయమని మండలంలోని సూరేపల్లి విపిఅండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసశర్మ అన్నారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పరీక్ష మెటీరీయల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు తోడ్పాటును అందిస్తున్న రాజు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వై. సురేష్, గుంటూరు అనీల్‌కుమార్, కార్తీక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



విశాలాంధ్ర - యద్దనపూడి : రాబోయే వేసవిలో ప్రతి గ్రామంలో తాగునీటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కృష్ణకుమారి అన్నారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పి.రజిని అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులను సాగర్ జలాలతో పూర్తిస్థాయిలో నింపాలని, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మండలంలో గృహ నిర్మాణాల లేఅవుట్లలోని 236 ప్లాట్లు ఉండగా, మొదటి విడతలు 120కిగాను 94లు పూర్తయినట్లు తెలిపారు. తాగునీటి చెరువుని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి తాగునీటిని నింపాలని భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య లేకుండా పోతుందని తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్ సర్వీసులు ఏర్పాటు చేయటం జరిగింది వారి హాల్ టికెట్ను చూపించి ఉచితంగా వారు పరీక్షా కేంద్రానికి వెళ్ళవచ్చు అని తెలిపారు. జడ్పీటీసి లక్ష్మీనారాయణ ఆర్డబ్ల్యూఎస్ అధికారి కాలేషా వలి, వైద్యాధికారి నిహారిక, సురేష్, సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

రోశయ్య కాలనీలో కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర -చీరాల : నాటుసారా, గంజాయి నిర్మూలనే లక్ష్యమని గతంలో నాటుసార తయారు చేసిన ప్రదేశాలతో పాటు గంజాయి విక్రయించే అనుమానితుల గృహాలను, క్షుణ్ణంగా తనిఖీలు చేశామని నాటుసారా తయారీ క్రయ, విక్రయాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చీరాల రెండవ పట్టణ సీఐ సోమయ్య అన్నారు. చీరాల రూరల్ రోశయ్య కాలనీలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పి మహేష్ సూచనలతో చీరాల డిఎస్పి శ్రీకాంత్ పర్యవేక్షణలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. చీరాల ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు,చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.మల్లికార్జునరావు చీరాల రెండవ పట్టణ ఎస్ఐలు పి.సురేష్, నాగరాజు,చంద్రావతి, చీరాల రూరల్ ఎస్ఐ జనార్దన్,సెబ్ అధికారులు 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుడి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామ సమీపంలోని బివిఎల్ క్వారీ వద్ద కార్మికుడు అనుమానస్పద రీతిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై వేమన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మీనారాయణ (35) గత రెండు సంవత్సరాలుగా గురుజేపల్లిలోని గ్రానైట్ క్వారీల్లో పని చేస్తూ ఇటీవల సత్యం మేస్త్రి వద్దకి వచ్చి క్వారీలలో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం మద్యం సేవించి గ్రానైట్ క్వారీ వద్దకు వెళ్లి అటు ఇటు తిరుగుతూ కొద్దిసేపటికి రోడ్డుపక్కనే సొమ్మసిల్లి పడిపోయాడు.అతనిని గమనించిన కార్మికులు క్వారీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వేమన మృతదేహాన్ని పరిశీలించి మృతుడి వివరాలు సేకరించారు మృతదేహాన్ని శవపంచినామా నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మహిళా సంక్షేమానికి సీఎం పెద్ద పీట

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మహిళల సంక్షేమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోన రఘుపతిపై హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పక్షపాతి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చెప్పారు. మహిళల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. దాన్లో భాగంగా వైయస్ఆర్ చేయూత, వైయస్సార్ ఆసరా లాంటి పథకాలను ప్రవేశపెట్టి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే దిశగా మహిళలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. మండల ఎంపీపీ షేక్ బాజీ, వైస్ ఎంపీపీ రామరాజు, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, మార్కెట్ బాపట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లీల శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ మండే విజయ్ కుమార్, మండల జడ్పీటిసి గోవాతోటి సురేఖ విజయ్, మండలం ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు, డ్వాక్రా గ్రూపు సంఘాలు మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పొదుపు సంఘం లీడర్‌పై ఫిర్యాదు

విశాలాంధ్ర - మార్టూరు : బ్యాంకులో జమ చేయాల్సిన గ్రూప్ డబ్బులు తన సొంతనికి వాడుకున్న గ్రూపు లీడర్‌పై జిల్లా కలెక్టర్‌కు గ్రూప్ సభ్యులు ఫిర్యాదు చేశారు. బాధితుల గ్రూప్ ఏపీఎం రాజరత్నం తెలిపిన వివరాల ప్రకారం వలపర్ల మేరీ మాత గ్రామైక్య సమైక్య సంఘం సభ్యులు తాము ప్రతినెల బ్యాంకులో జమ చేయవలసిన నగదును గ్రూప్ లీడర్ ఎం. మరియమ్మకు అందజేసేవారని తెలిపారు. గ్రూప్ సభ్యులందరూ డబ్బులు వసూలు చేసే 2 లక్షల 25 వేలు మరియమ్మకు అందజేయగా ఆ నగదును బ్యాంకులో జమ చేయకుండా తమ సొంత ప్రయోజనాలకు వాడుకున్నట్లు తెలిపారు. విషయంపై గ్రూప్ సభ్యులు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో ఆదేశాలు రావటంతో సమావేశం నిర్వహిస్తామని ఏపీఎం రాజారత్నం తెలిపారు.

విద్యార్థుల ప్రాణాలతో ఏపీ మోడల్ స్కూల్ చెలగాటం

విశాలాంధ్ర -చీరాల : ఈపురుపాలెం బైపాస్ నందు గల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిర్లక్ష్యానికి విద్యార్థులు బలవుతున్నారు. ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు 7 సీటర్ ఆటోలో స్కూలుకు రాకపోకలు జరుగుతున్నాయి. విద్యార్థుల ట్రాన్స్పోర్ట్‌కు వినియోగిస్తున్న ఆటోలు నిబంధనలకు లోబడి ఉండకపోవడమే కాకుండా ఆ వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు కూడా రెగ్యులర్ డ్రైవర్లు కాకపోవడం ప్రిన్సిపల్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఏపీ మోడల్ స్కూల్ నుండి బుర్లవారిపాలెం వెళ్లడానికి సుమారు నాలుగు కిలోమీటర్లు ఉండగా జాతీయ రహదారి,వాడరేవు రోడ్డు రద్దీ ట్రాఫిక్ దాటుకుని సెవెన్ సీటర్ ఆటోలో సుమారు 22 మంది విద్యార్థులు వెళ్ళటం గమనార్హం.ఈ వ్యవహారంపై విద్యాశాఖ పోలీసు శాఖ,ఆర్టిఏ అధికారులు గానీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది.

పేదలకు ఇళ్లు నిర్మిస్తామనే హామీని మరిచిన ప్రభుత్వం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేసి రోడ్డుపాలు చేస్తున్నారని జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకటశివనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ ద్వంద వైఖరి విధానాన్ని విడనాడకపోతే ప్రజలే చరమగీతం పడతారని ఎద్దేవా చేశారు. జగనన్న కాలనీలలో నిరుపేదలకు సెంటున్నర భూమిని కేటాయించి వారికి పావలా వడ్డీపై రూ. 2.5 లక్షల రూపాయలను లోన్ ఇప్పిస్తామని, కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వం నుండి 1,80,000 రూపా యలు అందిస్తామని హామీలను ఇచ్చి ఎన్నికలలో గెలుపొం దారని అన్నారు. మేనిఫెస్టోని నెరవేరుస్తున్నామని చెబుతూ నిరుపేద కట్టుకోవడానికి కావలసిన మౌలిక సదుపాయాలను సమకూర్చ కుండా వారి పీకపై కత్తి పెట్టి ఇల్లు కట్టకపోతే పట్టాలు వెనక్కి తీసుకోండని హుకుం జారీ చేసే దిక్కుమాలిన ప్రభుత్వాన్ని ఇక్కడే చూస్తున్నామని వాపోయారు. చిన్న ఇల్లు కట్టుకోవడానికి కావల సిన ఇసుక దొరకక నిరుపేదలైన వారు పడుతున్నటువంటి ఇబ్బందులను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వా లికానీ, కట్టలేకపోతే పట్టాలు ఎందుకు తీసుకున్నా రని నిరుపేదలను దూషించడం ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని గ్రహించాల్సిందిగా జనసేన పార్టీ అధికారులను కోరింది. నిరుపేదలకు ఇచ్చే సబ్సిడీతోపాటు ప్రభుత్వమే చొరవ తీసుకుని ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు ఇల్లు కట్టించి వారిని ఆదుకోవాల్సిందిగా కోరారు. జనసేన పార్టీ ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ప్రజాక్షేత్రంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలకు, సూచనలకు అనుగుణంగా బాపట్ల నియోజకవర్గంలో పార్టీ పనిచేస్తుందని ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ తెలిపారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

మత్స్య పర్యావరణ సంసిద్ధత పెంపునకు చర్యలు

విశాలాంధ్ర - నిజాం పట్నం : తీర ప్రాంతంలో మత్స్య పర్యావరణ సంసిద్ధతను పెంపొందించుటకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా మత్స్యశాఖ జేడీ పి.సురేష్ తెలిపారు. మండలంలోని నిజాంపట్నం-2 సచివాలయం వద్ద మంగళవారం చేపలు, రొయ్యల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. దీనిలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మత్స్యశాఖ జేడీ పి.సురేష్ హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎన్డీపి), గ్రీన్ క్లైమేట్ ఫండ్ (జీసీఎఫ్), జీవోఐ, జీవోఏపీ వారి సంయుక్తంగా గ్రీన్ క్లైమేట్ వారి ఆర్థిక నిధులతో చేపలు, రొయ్యల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి తీర ప్రాంతంలోని మత్స్యకార మహిళలకు జీవనోపాధులను పెంపొందించుటకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్ర మాన్ని ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజాం పట్నం, గోకర్ణమఠం, కొత్తపాలెం గ్రామాల మహిళా సొసైటీలకు చెందిన 20 మంది మహిళలు పాల్గొన్నారని చెప్పారు. వీరికి మొదటి రోజు చేపలు, రొయ్యలు ఎండ పెట్టుటకు వాటి షెల్ఫ్ లైఫ్ ఇతర వ్యాపార అంశాల గురించి అవగాహన కల్పించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి గాలి దేవుడు, ఎఫ్డిఓ షేక్ కౌసర్, డ్రై ఫిష్ యూనియన్ ప్రెసిడెంట్ మార్కండేయులు, కొత్తపాలెం సర్పంచ్ కె.రవి, జేఎం ఎక్స్ పోర్ట్స్ ప్రతినిధి జగన్మోహన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తీరిన మంచి నీటి కల

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ నగర్ గల నివసించే ప్రజలకు జల జీవన్ మిషన్ ద్వారా తీరిన తాగునీటి సమస్యను బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చొరవతో కనీసం బోర్లు కూడా పడని ప్రదేశానికి మంచినీటిని తీసుకెళ్లి ప్రజల ఆకాంక్ష తీర్చగలుగుతున్నామని ఖాజీపాలెం సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు తెలిపారు. మంగళవారం జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటు చేయగలిగామని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసిన కోన రఘుపతి బోర్లను ప్రారంభించారు. మండలంలో ముందుగా ఖాజీపాలెం గ్రామపంచాయతీలో ఈ పథకం ద్వారా నీరు అందించడం హర్షనీయమని ప్రజలు ఆనందించారు. కోన రఘుపతి చొరవతోనే ఈ సమస్య తీరిందని వైస్ ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ భాగ్యరాజు, దేవేంద్ర రాజు, కృష్ణమూర్తి రాజుగారు, రామచంద్ర రాజు, ఏసు భక్తి, స్థానిక వార్డు నంబర్లు పంచాయతీ సెక్రటరీ గారు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్కాంలు చేసిన వారిని రక్షిస్తున్నారు..

విశాలాంధ్ర - జె.పంగులూరు : మహిళలు రూపాయి రూపాయి పొదుపు చేసి, కూడబెట్టుకున్న డబ్బును స్కామ్ చేసి కొల్లగొట్టిన వారిని శిక్షించాల్సిన అధికారులు, మళ్లీ వారికే పెత్తనం ఇచ్చి కాపాడుతున్నారని పంగులూరు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు నూజెళ్ళపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గొట్టిపాటి వెంకటరత్నకుమారి విమర్శించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ కాంతి పథకంలో భాగంగా ఆసరా పథకాన్ని, వైయస్సార్ టోకరా పథకం అని పేరు మారిస్తే బాగుంటుందని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో వెలుగు పథకంలో స్కాములు జరిగాయని నూజెళ్ళపల్లి గ్రామంలో కూడా సుమారు కోటి రూపాయలకు పైగా కుంభకోణం జరిగిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ కుంభకోణంలో నిందితులు ఎవరనేది అధికారులు తెలుసని, ఇంతవరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పైగా వారికే సహకారం అందిస్తున్నట్టు ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని నాయకులు పైకి చెబుతున్న, జరుగుతున్న కుంభకోణాల వల్ల గ్రామీణ మహిళలు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా మహిళా అభ్యుదయాన్ని దృష్టిలో ఉంచుకొని కుంభకోణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని కోరారు.

ప్రమాద భరితంగా రహదారి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : గుంటూరు - రేపల్లె ప్రధాన రహదారి మార్గం ప్రమాద భరితంగా మారింది. మండలంలోని భట్టిప్రోలు - పల్లెకోన - పేటేరు వరకు గల 10 కిలో మీటర్ల సింగిల్ రహదారి ఇరువైపులా భారీగా గుంతలు ఏర్పడడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో ఆర్‌టిసి బస్సులు, వందల సంఖ్యలో లారీలు, ఆటోలు, కారులు, ట్రాక్టర్లు తదితర వాహనాలు పరుగులు తీస్తుంటాయి. వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునేందుకు మార్జిన్ దిగాలంటే వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ఇటీవల ఆర్‌టిసి బస్సు ఆటో బోల్తా పడడంతో పలువురు ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. వర్షాలు కురిస్తే రోడ్డు మార్జిన్‌లోని గుంతల్లోకి నీరు చేరి ఉంటున్నాయని గుంతలు కనిపించడం లేదని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు సంబంవించి ప్రజల ప్రాణాలు పోకముందే సంబంధిత అధికారులు రోడ్డు అభివృద్ధి చేయాలని ప్రయాణీకులు, వాహన చోదకులు కోరుతున్నారు.

నేడు మూలపాలెంలో చెరువు ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మూలపాలెం గ్రామ మంచి నీటి చెరువుని అమృత్ సరోవర్ పథకం కింద అభివృద్ధి చేసి పునఃప్రారంభ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించనున్నారని మూలపాలెం సర్పంచ్ బొలిమేర అనీల్‌కుమార్ తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొనాలని అనీల్ తెలిపారు.